RNI NO. TELTEL/2022/83470
●manasakshi.in
# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను: హరీశ్‌రావు



హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి కన్ను పడిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఎక్కడ భూములున్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రైతుల కోసమే పని చేయాలని.. దళారుల కోసం కాదన్నారు. గతంలో మార్కెట్‌కు భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకున్నామన్నారు. రూ.వెయ్యి కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, 100 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామని చెప్పారు.

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :195 | మంగళవారం 07 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



2లో..

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

థార్ ఎడారిలో ముడిచమురు ఉత్పత్తి పెంపు



2లో..

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ




- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు.



2లో..



## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్ 2..

అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం. ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్‌మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చు.



2లో..

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు.



2లో

## ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం



2లో

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

ఆధునీకరణ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన

ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ

మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సిఎం

225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం



## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి



హైదరాబాద్: రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం ఏమిచ్చిందని భారాస, కాంగ్రెస్‌లు పదేపదే ప్రశ్నిస్తుంటాయని, కేంద్ర సహకారం లేనిదే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం కాదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. రాష్ట్రంలో వచ్చేది భాజపా డబుల్ ఇంజిన్ సర్కారేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం భాజపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు తదితరులతో కలిసి రామచందర్‌రావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. "రాష్ట్రంలో భాజపాకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. సభ్యత్వం 40 లక్షలకు చేరింది. ప్రజలు భారాస, కాంగ్రెస్‌ల పాలన చూసి విసిగిపోయారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో 2,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు రాగా మోదీ పగ్గాలు చేపట్టాక 2,800 కిలోమీటర్ల మేర వచ్చాయి. హైదరాబాద్ చుట్టూ అనేక పరిశ్రమలు, విద్యా సంస్థలను కేంద్రం ఏర్పాటుచేసింది. అసలు రాష్ట్రంలో కేంద్ర సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలి" అని అన్నారు. "పార్టీలో నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండాలి. సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకునేది లేదని" హెచ్చరించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు మాట్లాడుతూ..దేశం ఇంకా పటిష్ఠం కావడానికి మోదీ నాయకత్వం ఎంతో అవసరమన్నారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం టీవీ నటి పూజిత జొన్నలగడ్డతో పాటు మరికొందరు భాజపాలో చేరారు. ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్‌రెడ్డి, మల్క కొమరయ్య, పార్టీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ బంద్ ప్రశాంతం



సంగారెడ్డి: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో.. కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి నిరసనగా సోమవారం భారాస చేపట్టిన గజ్వేల్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలను నిర్వాహకులు స్వచ్ఛందంగా మూసివేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారాస కార్యకర్తలు, నాయకులు గజ్వేల్ పట్టణానికి తరలివచ్చారు. పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్సు డిపో వద్ద బైఠాయించి..బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. భారాస కార్యకర్తలు దుకాణాలు మూసి వేయాలంటూ దుకాణదారులపై ఒత్తిడి తెచ్చారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యయుతంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఫొటో ఏర్పాటు చేశామని, దాడికి పాల్పడలేదని పేర్కొన్నారు.

# బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ



నిర్మల్: నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభ్యాసాలకు ఆలవాలమైన క్షేత్రం పునర్నిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షి ప్రతిష్ఠితమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టుకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రతీతి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునర్నిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు.

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి





అనంతపురం: బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు,
స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా



ఆదిలాబాద్: గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రిబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రిబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. ట్రిబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది. మరోవైపు ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి 19 అప్పీలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు సుప్రీం కోర్టుకు ఎన్నికల సంఘం తెలియజేసింది

# ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని భావించారని, కానీ రద్దు చేసి చూపించామని అన్నారు. అలాగే, ఎన్డీయే కూటమి కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల కోసం, జాతి ప్రయోజనాల కోసం ఈ కూటమి పనిచేస్తోందన్నారు.

# పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

న్యూఢిల్లీ:అమెరికా–ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార్' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి రిఫైనరీకి రవాణా చేస్తారు. 2025–26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్–నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా
చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

అమరావతి: బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా




హైదరాబాద్: ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మిలలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల

# ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట రూరల్,06 ఏప్రిల్, మనసాక్షి**



రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కుప్పిరెడ్డిగూడెం, రాంకోటి తండాలో ఏఎల్ఎఫ్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా వారితో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు.రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గతంలో 10 ఐకెపి సెంటర్లు ఉండేదని ఇప్పుడు 12 సెంటర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి,వేంకటి శేఖర్ రెడ్డి, భూక్య జ్యోతి లింగ నాయక్,కాంగ్రెస్ నాయకులు కోతి గోపాల్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, గుణగంటి సతీష్, చింతమల్ల రమేష్, చెంచల నిఖిల్ నాయుడు, నాగేల్లి అరుణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, టీఎంసీ శ్వేత, సిఓ సువర్ణ, సిఓ ఉమా,ఐకెపి నిర్వాహకులు ఉప్పమ్మ, రమణ, సునంద, కవిత, కనుక రేణుక, రాంకోటి తండా ఐకెపి నిర్వాహకులు జాటోత్ చిలకమ్మా, ధరావతు లక్ష్మి, ధరావత శైలజ, వార్డు ఇన్చార్జ్ వాజిదు, రైతులు సిహెచ్ యాదగిరి, నంద్యాల వెంకటురెడ్డి, బోలా వెంకట్ రెడ్డి, బోలా నాగేందర్ రెడ్డి, వేంకటి వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి,
వేంకటి సురేందర్ రెడ్డి, జాటోత్ మంతా, ధరావత్ కృష్ణ, మోతిలాల్, జాటోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# కూలర్ బహుకరించిన కౌన్సిలర్



**నేరేడుచర్ల ఏప్రిల్ 6 మనసాక్షి**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డ్ లో గల అంగన్వాడీ కేంద్ర పిల్లలకు కూలర్ బహూకరించిన 14 వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి- నాగేశ్వర రావు.. చింతబండ లోని అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలకోసం ఈ వేసవి కాలం లోని ఎండ తాపానికి గురికాకుండా ఉండేందుకు 14 వ వార్డ్ కౌన్సిలర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల విజయలక్ష్మి- నాగేశ్వర రావు గార్ల కూతురు చైత్ర పుట్టిన రోజు సందర్భంగా కూలర్ బహూకరించి, పిల్లందరికీ ఆటబొమ్మలు ఇచ్చి, కేక్ కటింగ్ చేయించి,పిల్లందరికీ బిర్యాని అందించడం జరిగింది.. జనసేన పార్టీ తొలి కౌన్సిలర్ గా విజయాన్ని అందించిన ఈ వార్డ్ ప్రజలకి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలియచేసారు, ఈ అంగన్వాడీ కేంద్రం కి ఎల్లపుడు అందుబాటులో ఉంటానని చిన్నపిల్లలకి, బాలింతలకి , గర్భిణి స్రీ లకి పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు, కొమ్మరాజు శ్రీను,తమ్మన బోయిన సైదులు,అంగన్వాడీ సూపర్వైజర్ నక్కా రాజ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్ గుడి పాటి జయమ్మ, ఆశ వర్కర్ బిపాషా, ఆర్పీ చంద్రకళ,మరియు విద్యార్థులు, బాలింతలు, గర్భిణి స్త్రీ లు పాల్గొన్నారు

# వినూత్న ఆలోచనలతో రండి

## పారిశ్రామికవేత్తలు గా మారండి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ, ఏప్రిల్ 6, మన సాక్షి .**



ఈనెల 11న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్స్ లో తెలంగాణ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో "ఇన్నోవేషన్ పంచాయత్" ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఇన్నోవేషన్ పంచాయత్ పై రూపొందించిన గోడ పత్రికను సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ, సూర్యాపేట అలాగే యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదికగా ఇన్నోవేషన్ పంచాయత్ ను రూపొందించారాని, యువత తమ ఆలోచన, ఆవిష్కరణ అలాగే పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలుంటే ఈ వేదిక ద్వారా రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం పై సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ మరియు స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దారని ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించవచ్చని వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ,నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసి అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు.అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరుస్తుందని, ఈ జిల్లాల నుండి ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ,ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎఫ్ఓ రాజశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,
ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి, ఈడియం దుర్గారావు,టి జి ఐ సి కో ఆర్డినేటర్లు అనూష,ఫరీన తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం



**నేరేడుచర్ల ఏప్రిల్ 6 మనసాక్షి**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆరవ అంగన్వాడీ కేంద్రంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అధ్యక్షాత వహించిన ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశంది. సోమవారం జరిగింది. ఈ సమావేశానికి 11 మంది ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.పావష్టిక ఆహరం, బాలామృతం గుడ్లు పంపిని జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరిత ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు విద్యార్థులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాణదివే ఆశయ సాదనకు కృషి చేయాలి

**కేతేపల్లి, మన సాక్షి:**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బిటి రాణదివే వర్ధంతి సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటి రణదివే ఆశయం కార్మికుల రాజ్యం రావాలని, కష్ట జీవులకు ఈ సమాజం లో దక్కాల్సిన హక్కులు పూర్తిగా అందాలని, దానికి మార్గం పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. కార్మికుల కోసం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)ను స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షుడు గా అనేక పోరాటాల ఉద్యమాలు చేసి, సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల అనేక హక్కులు ఆయన సాధించాడని అన్నారు. నిరంతరం కార్మికుని యొక్క జీవితం మెరుగు పరచడానికి, వారి అభివృద్ధిని కోరుకొనే వారు కార్మికుడు పని చేస్తున్న రంగం నుంచి అందాల్సిన హక్కులను వివరిస్తూ వాటిని సాధించు కొనడానికి పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని, కార్మికుల లో చైతన్యం కలిగించే వారి మరణం కార్మిక వర్గానికి తీరని లోటని ఆయన అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్యన లేక పోయినా వారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని సిఐటియు నాయకులుగా నిరంతరం పోరాటాల ఆందోళన కార్యక్రమాలు కొన సాగిస్తామని, వారు ఆశించిన ఆశయాలు సాధనకోసం పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఏళ్ల అశోక్ రెడ్డి, వార్డ్ మెంబర్లు థామస్, లూర్దు, కార్మికులు దిలీప్, లింగయ్య, జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కే సి ఆర్ కార్యాలయం పై దాడి పిరికి పందల చర్య

**శాలిగౌరారం ఏప్రిల్ 6 మనసాక్షి**

తెలంగాణ రాష్ట్ర కార్యసాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని పిరికిపంద చర్య అని శాలిగౌరారం మండల బి ఆర్ ఎస్ వి నాయకులు ఇంద్రకంటి రమేష్ఒక ప్రకటన లో అన్నారు.గజ్వేల్లో కేసీఆర్ క్యాంపు ఆఫీస్పై కాంగ్రెస్ గూండాలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందిని కాంగ్రెస్ గుండాల అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు.రాష్ట్రంలో గత రెండేళ్లుగా కాంగ్రెస్ నాయకులు ఏదో ఒక రకంగా అరాచకాలు సృష్టిస్తూ గందరగోళం చేస్తున్నారని,ఉద్యమ నాయకుడైన కేసీఆర్ క్యాంపు కార్యాలయంపైనే దాడులు చేసారంటే రాష్ట్రమంతా ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవాలన్నారు.
పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా మారి ఇలాంటి సంఘటనలకు వత్తాసు పలకడం దుర్మార్గ మని,ఇలాంటి చిల్లర దాడులకు కేసీఆర్ సైన్యం భయపడదన్నారు.ఎన్ని అరాచకాలు అడ్డంకులు సృష్టించినా బిఆర్ఎస్ పార్టీగా ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కునేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# ధాన్యం సేకరణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నల్లగొండ ఏప్రిల్ 6 మన సాక్షి.**

2025- 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ "ఏ" రకానికి 2389/- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు,తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చుని ఆయన రైతులకు సూచించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు అన్నింటిని రికార్డు రూపంలో నమోదు చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే వెంటనే అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, కంట్రోల్ రూమ్ లో 24 గంటలు విధులు నిర్వహించే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి తదితరులు ఉన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపేట

**చింతపల్లి. ఏప్రిల్ 6 మన సాక్షి.**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా నేడు స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గుడిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గం అభివృదే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఎంతో ప్రాచుర్యం కలిగిన ఈ దేవాలయం మునుముందు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక సర్పంచ్ జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ లు వారిని తులసి మాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దేరంగుల మహేష్, పేద పండితులు సుబ్బయ్య శర్మ, యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక సర్పంచ్ జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహా యాదవ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి,మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, మాస భాస్కర్, దొంతగోని శేఖర్ గౌడ్, మేడపు అంజయ్య, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం.



**నకిరేకల్ ఏప్రిల్ 6 మనసాక్షి**

నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం ప్రాంతానికి చెందిన కనుకుంట్ల సుశీల (70) గుండెపోటుతో మృతి చెందారు నకిరేకల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు డెడ్ బాడీ పై భర్త శంకర్ రెడ్డి కుమారులు కనుకుంట్ల సుధీర్ రెడ్డి కనుకుంట్ల నవీన్ రెడ్డి కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో అంగీకరించి నేత్రదానం చేశారు నార్కట్ పల్లి కామినేని వైద్యశాలకు మృతదేహాన్ని నల్లగొండ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అప్పగించారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప,ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ అశోక్ రెడ్డి డిసి ఎర్ర శంభు లింగారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు కోశాధికారి అండె వెంకన్న క్లబ్ ప్రతినిధి చౌగోని శ్రీనివాస్ సిపిఎం నాయకులు బొజ్జ చిన్న వెంకులు వంటపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**చింత పల్లి, ఏప్రిల్ 6.మన సాక్షి..**



పశువులకు, గేదెలకు గాలికుంట వ్యాధులు సోక కుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ భాను కిరణ్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని మల్లా రెడ్డిపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. గ్రామంలోని పశువులు, గేదెలు కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం పంచుకోవాలని అన్నారు. అనంతరంగ్రామ సర్పంచ్ నల్ల సుమిత సుమిత రఘుమా రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులని తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.
ప్రభుత్వం నుండి అందే ప్రతి టీకాలు పశువులకు ముఖ్యమని తుచా తప్పకుండా సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు , పాడి రైతులు, పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ రాహుల్ , గణేష్ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని రాస్తారోకో

**సూర్యాపేట ఏప్రిల్ 6 మనసాక్షి**




సూర్యాపేట పట్టణంలో చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని,పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి బాలాజీ గ్రాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిర్వహిస్తుండగా, ఆ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్ వారు, ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన పనులను నేటి వరకు పూర్తి చేయలేదని, పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏ బజారులో చూసినా ఏ వాడలో చూసినా డ్రిల్లింగ్ మిషన్ గుంతలు, నాళాల(మ్యాన్ హోల్స్) కోసం తవ్విన పెద్ద పెద్ద గోతులతో ప్రజలకు రవాణా ఇబ్బందులు కలుగుతున్నాయని వారు ఆవేదన చెందారు. అతుకుల గతుకుల రోడ్లమీద అనేక సందర్భాలలో ప్రయాణికులు కాళ్లు చేతులు విరగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు.దుమ్ము ధూళితో అనారోగ్యం పాలయ్యి శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారు అనేకమంది ఉన్నారని ఆవేదన చెందారు.ఈ పనులను స్థానిక ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పట్టించకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాసులకు కక్కుర్తి పడ్డ అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ కి కలిసి వస్తున్న అంశం అన్నారు. కాబట్టి మున్సిపల్ చైర్మన్, అధికార పార్టీ నాయకులు, పబ్లిక్ హెల్త్ డి.ఈ దృష్టి పెట్టి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పనుల పట్ల నిర్లక్ష్య పూరిత వైఖరి అవలంబిస్తున్న కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హెచ్చరించారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న సందర్భంలో పట్టణ పోలీసులు బ్యానర్ను చించి వేస్తూ, నాయకులందరిని అరెస్ట్ చేశారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషిమాత, కోశాధికారి జయమ్మ, టి యుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కర్ణాకర్, పార్టీ నాయకులు శేషగిరి, మోహన్,నారాయణ, బిక్షం, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు పద్మ, లక్ష్మి, పావని, అనసూయ, రేణుక, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.చేశారు.పోలీసు ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి స్టేషన్ కి తీసుకువెళ్లారు.

# ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి




**జిల్లా వైద్య అధికారి వెంకటరమణ**

**సూర్యాపేట ఏప్రిల్ 6 మనసాక్షి**

ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని డిడబ్ల్యుఓ ఆఫీసర్ నరసింహారావు,డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు నుండి కిరాణం మర్చంట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిరాణం మర్చంట్ అసోసియేషన్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫుడ్ సేఫ్టీ శాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వాకథాన్ను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి ఆహారాన్ని తీసుకోవాలని జంక్ ఫుడ్ వంటి ఆహారానికి దూరంగా ఉండాలని కోరారు. మన తీసుకునే వాటర్ బాటిల్లో మైక్రో ప్లాస్టిక్ కారకాలు ఉంటాయని అవి క్యాన్సర్ రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. బిపి, షుగర్, ఒబిసిటీ నియంత్రణకు వ్యాయామం చక్కటి పరిష్కారం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉన్నట్లయితే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్, వి సంజీవరెడ్డి, కిరాణం మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెన్న రామచంద్ర రెడ్డి, నరసింహారావు, ఆశా లు ఏఎన్ఎం లు నర్సింగ్ విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

# బోరు పక్కనే బోరు వేశారు

## రైతు తాసిల్దార్‌కు ఫిర్యాదు

**తుంగతుర్తి మన సాక్షి ఏప్రిల్ 6.**



తుంగతుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో రైతు తన వ్యవసాయ బోరు పక్కనే పక్కనే మరొక రైతు బోరు వేయడంతో తన బోరు ఎండిపోయిందని నిరసనతో ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే. తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామ నివాసి రైతు తల్లడ చొక్కయ్య కుచెందిన భూమి వెంపటి గ్రామ శివారులో సర్వే నెంబరు 415,289 తన వ్యవసాయ భూమి ఉంది. పక్కనే ఉన్న మరొక రైతు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి బోరు వేశారని.. అతను బోరువేయడంతో తన బోరు ఎండిపోయిందని.. స్థానిక తహసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ గతంలో వినతి పత్రం అందజేశానని.. ఇంతవరకు జిల్లా కలెక్టర్ గాని, తాసిల్దారు గాని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారం వారం తాసిల్దార్ చుట్టూ తిరుగుతున్నానని, తన పంట పొలం ఎండిపోయే స్థితిలో ఉందని తనకు న్యాయం చేయాలని తెలియజేశారు. ఇప్పటికీ మూడు నెలలు కలెక్టర్ కు తాహసిల్దార్ కు అర్జీ పెట్టుకున్నారని రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మార్వో దయానంద్ ను వివరణ కోరగా.. ఈ విషయం తన దృష్టికి తెచ్చారని బాధిత రైతు చొక్కయ్య తనకు వినతిపత్రం అందజేశారని తక్షణమే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి బోరువేసిన అతనిపై చర్యలు తీసుకుంటామని.. బోరును సీజ్ చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. 100 నుండి 150 మీటర్ల దూరంలో బోరుకు బోరుకు మధ్య దూరం పాటించాలని రైతులకు సూచించారు. లేనియెడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోర్ ను సీజ్ చేస్తామని తెలిపారు.

# అవయవ దానం.. ఒక అశ్వమేధ యాగం



**సూర్యాపేట ఏప్రిల్ 6 మనసాక్షి**

స్పందన శరీర, అవయవ దాన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణానికి చెందిన విశ్రాంత జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి డిఎస్వి శర్మ తమ అవయవ దాన అంగీకార పత్రాన్ని సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా స్పందన స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు గుండా రమేష్ మాట్లాడుతూ డిఎస్వి శర్మ విశాల దృక్పథంతో, మానవీయ కోణంలో పవిత్ర ఆశయంతో శరీర, అవయవ దాతగా ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని, అవయవ దానం ఒక అశ్వమేధ యాగంతో సమానమని ఈ ముందడుగు భావితరాలకు ప్రేరణ ప్రయత్నమని ప్రస్తుతించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు జి రమేష్, మిట్ట కోల కోటయ్య, కోశాధికారి హెచ్. పిచ్చిరెడ్డి, సభ్యులు రౌతు రమేష్ అంగీకార పత్రాన్ని స్వీకరిస్తూ, దాత డిఎస్వి శర్మ సహృదయతను, సత్సంకల్పాన్ని అభినందించారు. శర్మ మాట్లాడుతూ ఈ ప్రక్రియ వల్ల మానవుడు మరణించిన ఇతరులలో జీవిస్తూ జన్మ సార్ధకతను పొందవచ్చు అని, అంతేగాక వైద్య విద్యార్థులకు శాస్త్రీయ పరిశోధన నిమిత్తం విజ్ఞానదాయకంగా ఉండగలదని అభిప్రాయపడ్డారు.

# చింతపల్లిలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

**చింతపల్లి. ఏప్రిల్ 6 మన సాక్షి..**




జాతీయవాదమే భారతీయ జనతా పార్టీకి పునాది అని వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం పార్టీ కంటే దేశం ముఖ్యం ఇది భారతీయ జనతా పార్టీ విధానం అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని తేలేడు, గాసిరం తండా, చింతపల్లి బూతులో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆయా బూతులలో పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని ఇద్దరితో మొదలైన పార్టీ ప్రయాణం నేడు కోట్ల మందికి బిజెపి చేరువైందని వారన్నారు. కుహన లౌకికవాదులకు తగిన బుద్ధి చెప్పడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పార్టీని మరింత బరుపేతం చేసే దిశలో ప్రతి ఒక్కరం ప్రయాణిద్దాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లాలూ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, జిల్లా నాయకులు చెన్నమోని రాములు, శవర్ల రమేష్ యాదవ్, దావా శ్రీనివాస్, కుక్కడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎండి జహంగీర్, ధరణి పతి రమణారావు, మోర వెంకటరమణ, జక్కుల రమేష్, ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్, సోమరాజు ప్రదీప్, గుండ్లపల్లి లక్ష్మణ్, మొగిలమోని రవి,కడారి కృష్ణ, బాల్ జంగయ్య గౌడ్, బూత్ అధ్యక్షులు పాలకూర రాజు, మొగిలిముని మల్లేష్, గజ్జె అభినవ్,మరల వెంకటయ్య, రామావత్ వీరేందర్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి రథోత్సవం

**చింతపల్లి. ఏప్రిల్ 6 మనసాక్షి.**



కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి ప్రక్కన చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో గత 600 సంవత్సరాల క్రితం నెలకొని ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు గత వారం రోజుల నుండి జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఘనంగా వేలాది మంది భక్తుల నడుమ స్వామివారి రథోత్సవాన్ని జై శ్రీ లక్ష్మీనరసింహ అంటూ యువకులు నినాదాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని రథోత్సవాన్ని కనులారా విందంగా తిలకించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు దాతలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అందజేశారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, దేవాలయ చైర్మన్ దేరంగుల మహేష్ మాల్‌మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, సిద్దాల అశోక్, కొప్పుల జంగయ్య గౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, మర్ల వెంకటయ్య, సందు పట్ల లక్ష్మణ్ సాగర్, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, ఎస్సై ముత్యాల రామ్మూర్తి, వేద పండితులు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి జి. శేఖర్,శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కబేళాలకు పశువుల తరలింపుపై చర్యలు తీసుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షులు భూక్య కిషన్ నాయక్**

**కురవి, మన సాక్షి**



కురవి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే పశు వుల సంతను ఆసరాగా చేసుకుని, పశు వులను అక్రమంగా కబేళాలకు తరలిస్తే ఊరుకునేది లేదని బీజేపీ కురవి మండల అధ్యక్షులు భూక్య కిషన్ నాయక్ హెచ్చరించారు. అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి. వ్యవసాయ అవసరాల కోసం పశువులను కొనుగోలు చేసే రైతులకు ఈ సంత వేదిక కావాలని, కానీ కొందరు అక్రమార్కులు పశు వులను కబేళాలకు తరలిస్తూ లాభపడుతున్నారని ఆయన ఆరోపించారు. రవాణా నిబంధనలకు విరుద్ధంగా, మూగజీవాలను హింసిస్తూ వాహనాల్లో తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల అక్రమ రవాణాపై పోలీసులు, సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కిషన్ నాయక్ హెచ్చరించారు.

# వార్డు అభివృద్దే లక్ష్యం

**తుంగతుర్తి మన సాక్షి ఏప్రిల్ 6.**



తుంగతుర్తి గ్రామపంచాయతీ రెండవ వార్డ్ మెంబర్ ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు. మాట్లాడుతూ తుంగతుర్తి పట్టణంలోనిగత 20 సంవత్సరాలుగా నిరుపయోగంగా బోరు ఉండడంతో ఆ బోరులో నీరు ఉండడం తోకొత్త మోటర్ బిగించి ప్రజల నీటి కష్టాలను తీర్చిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్. గ్రామ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డ్ లో గత కొంత కాలంగా చెడిపోయి నిరుపయోగం గ ఉన్న బోరులో ఏఐసిసి మెంబర్ శ్రీ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆలోచన మేరకు తుంగతుర్తి గ్రామపంచాయతీ నుండి కొత్త మోటర్ బిగించడం ప్రారంభించడం జరిగింది.ఈ మేరకు వార్డు ప్రజలు పట్టణంలోని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడురామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి తుంగతుర్తి సర్పంచ్ కి కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు సభ్యులు ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరుస్తున్న పట్టణ ప్రజలు పలువురు వార్డు సభ్యులు.

# చలివేంద్రం ప్రారంభం

**నాచారం,ఏప్రిల్06,మన సాక్షి:**



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవ సంస్థ ఛైర్మెన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం హెచ్ ఎం టి నగర్ బస్టాప్ వద్ద చలివేంద్రాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవి నాయక్, బిజెపి అధికార ప్రతినిధి తాడూరీ శ్రీనివాస్ లు హాజరై చలివేంద్రాన్ని ప్రారంబించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సమాజ సేవే లక్ష్యంగా తమ సేవాసంస్థ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని రాగిరి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా నాయకులు మల్లెల నర్సింగ్ రావు, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అంపాల అనిత పద్మారెడ్డి , అభిషేక్ గౌడ్, విరూపాక్ష నవీన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి పాదం వెంకటేష్, రమేష్ గౌడ్, కె శ్రీనివాస్ యాదవ్, బాలు, భాస్కర్, కిషోర్, వెంకటేశ్వర్లు, వెంకటేష్ , ఓ వెంకటేష్, నరసింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్, మహిళా నాయకురాలు వరలక్ష్మి ,డింపుల్, కల్పన, జ్యోతి రెడ్డి , పలువురు బిజెపి నాయకులు మరియు అఖిల పార్టీ నాయకులు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి ,భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి , మధుసూదన్ రెడ్డి, రాంబాబు, చారి, నాగరాజు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 47వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 06 మనసాక్షి:-**



నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఉత్సాహభరిత వాతావరణం లో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. బీజేపీ నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి నారాయణపేట మున్సిపల్ చైర్మన్ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల రాఘవేంద్ర రెడ్డి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామసుందర్ , బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా, పట్టణ నాయకులు, పదాది కారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నాగురావు నామాజి మాట్లాడుతూ వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం, పార్టీ కంటే దేశం ముఖ్యం అంత్యో దయ బీజేపీ సిద్ధాంతాన్ని స్పష్టంగా ప్రస్తుతించారు. 1980 లోనే నారాయణపేట మున్సిపల్ లో బీజేపీ 8స్థానాలు గెలిచిందనీ దురదృష్టవశాత్తు అప్పటి జనతాపార్టీ నలుగురు సభ్యులు కాంగ్రెస్ కు మద్దతు చేయడంతో చైర్మన్ సీటు చైజారిందని తెలిపారు, ఈమధ్య పశ్చిమదేశలో ఇరాన్ ,అమెరికా యుద్ధాలు జరుగుతున్న మన దేశానికి ఎందులోను లోటు రాకుండా చూసింది కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన ఈ పార్టీ ప్రయాణం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన గొప్ప ప్రస్థానాన్నికి చేరుకుం దన్నారు. జాతీయవా దం ,సాంస్కృతిక పునరుజ్జీవనం పునాదులపై నిలిచిన బీజేపీ, ఓటమిలో నిరుత్సాహపడకుండా, గెలుపులో అహంకారం చూపకుండా సమతుల్య నాయకత్వంతో కోట్లాది భారతీయుల విశ్వాసాన్ని సంపాదించిందన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే నినాదంతో, మన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో పార్టీ దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తూ, అనేక అసా ధారణ విజయాలను నమో దు చేసిందనారు. ఓటమిని స్ఫూర్తిగా, గెలుపును బాధ్య తగా భావిస్తూ, నవ భారత నిర్మాణం దిశగా బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని నాగురావు నామాజి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలి

**మిర్యాలగూడలో రైస్ మిల్లులో జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఆకస్మిక తనిఖీ**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 06, మన సాక్షి:**





జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు.

సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహా తేజ రైస్ మిల్లునుఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వ గదులను బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దిగుమతి చేసుకుని, కొనుగోలు చేయాలని మిల్లర్లకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుండి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసి, ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్ శ్రీరామ్, బాబి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వెల్దండ పంచాయతీకి తిరిగి ఫ్రీజర్ బాక్స్

**గరిడేపల్లి ఏప్రిల్ 6 మనసాక్షి**



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గరిడేపల్లి మండల ఎంపీడీవో సరోజ మండల ఎంపీ ఓ ఎండి ఇబ్రహీం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ ను వెలిదండ గ్రామపంచాయతీకి తిరిగి అప్పగించారు జరిగింది ఇట్టి కార్యక్రమంలో దాత గడ్డం అనిల్ కుమార్ గ్రామ పెద్దలు మేకల కనకారావు, పెండెం వీరస్వామి చనగాని పెద్ద సాంబయ్య,కందుల జానయ్య దేవరం బాలకృష్ణ,గుంటి వెంకటేశ్వర్లు, కామల్ల రవి ములకలపల్లి వెంకటేశ్వర్లు, గండు నరేష్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపులకు మరమ్మతులు



**అర్వపల్లి ఏప్రిల్ 6 మన సాక్షి**

ప్రజల మంచినీటి అవసరాలతో పాటు నిత్య అవసరాలకు ఉపయోగపడిన చేతిపంపులు,(బోరింగులు)లు గతచరిత్రకు ఆనవాళ్లుగా ఉన్నాయి.

ఇప్పటికి కూడా కరెంటు రెండు మూడు గంటలు గ్రామాలలో లేకపోతే నీటి సరఫరాకు ఆ చేతిపంపులే, దిక్కు.

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఈరోజు చేతిపంపులను రిపేరు చేయించి తిరిగి ప్రజలకు అవసరం కొరకు వినియోగంలో తెచ్చినట్లు స్థానిక సర్పంచ్ బింగి కృష్ణమూర్తి తెలిపారు. ఈ వేసవికాలంలో ప్రజలకు కరెంటు ఉందా లేకున్నా నీటి సరఫరా కు ఎక్కడ ఇబ్బంది కలవకుండా గ్రామంలో ఉన్న పాత బోరింగ్ ల ను మొత్తం కూడా రిపేరు చేయించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, వార్డ్ మెంబర్లు కీర్తి విజయ మహేశ్వరి సందీప్ గ్రామ ప్రముఖులు పిచ్చయ్య కుంభంసత్తయ్య, చల్ల సత్యనారాయణ సందీప్ నరేష్ సైదులు గ్రామపంచాయతీ సిబ్బంది రామ్మూర్తి సతీష్ బీముడు ఎల్లయ్య శ్రీరాములు భార్గవ్ తో పాటు ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు

# రణదీవే 32వ వర్ధంతి

**గరిడేపల్లి ఏప్రిల్ 6 మనసాక్షి**



గరిడేపల్లిమండలకేంద్రంలోఎంఎస్ భవన్ లో భారత దేశ మొట్టమొదటి కార్మిక ఉద్యమ నేత రణదీవే 32వ వర్ధంతి జరిగినది ఈ కార్యక్రమాన్ని ద్వేషించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ 19 వందల నాలుగు లో మహారాష్ట్రలోని బొంబాయిలో జన్మించిన రణదీవి కార్మిక ఉద్య మాన్ని ప్రారంభించి బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేసి తనదైన శైలిలో కమ్యూనిస్టు పార్టీలో కీలక భూమిక పోషించి మొట్టమొదట అఖిలభారత ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి 1975 యూనియన్ స్థాపించి తన సొంత ప్రయోజనాల కన్నా కార్మికుల శ్రేయస్సు కోరుకున్న గొప్ప వ్యక్తి రణదీవ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఉమా స్వర్ణ శైలజ ధనలక్ష్మి నాగమణి షంబయ్య ఆర్ వెంకన్న పోలేపల్లి భూగమ్మ భవాని జయమ్మ సుజాత లక్ష్మి వెంకటరమణ కొత్త పాల్గొన్నారు

# ఒట్టిపోతున్న పశువుల నీటి తొట్లు

**చింతపల్లి. ఏప్రిల్ 6 మన సాక్షి.**



వేసవి సమీపిస్తున్న దృశ్య పశువులు, జీవాల త్రాగునీటి కోసం గతంలో గ్రామ శివార్లలో లక్షలాది నిధులు వెచ్చించి అప్పటి ప్రభుత్వం పశువుల నీటి తొట్లను ఏర్పాటు చేశారు. అవి నేడు ఒట్టి పోయి వృధాగా దర్శనం ఇస్తున్న మండల అధికారులకు, గ్రామ సర్పంచులకు కానీ వాటిపై ఏమాత్రం శ్రద్ధ లేదన్న విషయం దీన్ని బట్టి అర్థమవుతుంది. నీటి తొట్ల కోసం లక్షల నిధులు వెచ్చిస్తే అవివృధా అవుతున్నాయి తప్ప సద్వినియోగం అవతలేవని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికే ఎండలు తీవ్రతరం అయ్యాయి. మరో రెండు నెలలు వేసవి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పు తున్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని జిల్లా అధికారులు మండల అధికారు గ్రామ పాలన అధికారులు, దృష్టిలో పెట్టుకొని మూగ జీవాల కోసం నెలకొల్పిన నీటి తొట్లలో గ్రామపంచాయతీ నుండి నీటిని నింపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ నీటి తొట్లు వృధా కాకుండా పశువులు, మూగ జీవాలు కలిగిన రైతులకు న్యాయం చేకూర్చాలని వివిధ గ్రామాల రైతులు అధికారులను కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి ఏప్రిల్ 06 మన సాక్షి**



అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసిల్దార్ హిమబిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, మధ్యవర్తుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రంలో ధాన్యం తూకం, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏవో దేవపంగు ప్రసాద్, సర్పంచ్ కంటూ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గాదె వెంకన్న,సీఈఓ ఉయ్యాల నాగేశ్వరరావు, నాయకులు గింజుపల్లి సురేష్, సిబ్బంది వీరయ్య, మాధవి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంటలు పూడ్చిన ఆటో డ్రైవర్లు



**అర్వపల్లి ఏప్రిల్ 6 మన సాక్షి**

మండల కేంద్రమైన అర్వపల్లి నుండి కాసర్ల పహాడ్ వరకు ఉన్న నాలుగు కిలోమీటర్ల రహదారి పూర్తిగా కుంతలు పడడంతో ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుంతలు పూడ్చుకున్న సంఘటన మండల పరిధిలోని అర్వపల్లిలో జరిగింది.

15 సంవత్సరాల క్రితం అరవపల్లి నుండి కాసర్ల పాడు కొమ్మాల వరకు రోడ్డు నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు లేకపోవడంతో, రోడ్డు మొత్తం కూడా గుంతలు పడి పాదచారాలు కూడా, నడవలేని స్థితికి వచ్చింది. ప్రభుత్వాలని నమ్ముకుంటే రోజు జీవనాధారమైన ఆటోలు గుంతల వలన చెడిపోవడంతో, ఆటో డ్రైవర్లు అందరు కూడా రోడ్డును రిపేరు చేయాలని నిశ్చయానికి వచ్చారు.

కాసర్లపాడు గ్రామానికి చెందిన హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు బొల్లం వీరమల్లు ఆధ్వర్యంలో, గుంటలను పూడ్చే కార్యక్రమాన్ని రెండు రోజులు కష్టపడి నిర్వహించారు. ప్రభుత్వం కొత్త రోడ్డు నిర్మించే వరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా, ఆటోలు రిపేరు రాకుండా గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని మేము స్వతహాగా చేపట్టినట్లు, సీనియర్ ఆటో డ్రైవర్ సిరికొండ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దండుగల వెంకన్న, కే సంజీవ, దండుగల ఎల్లయ్య, పి సుందర్, కొరివి సాయి తేజ, కే గోపాల్ ఎం శ్రీను, గడ్డం బుచ్చి రాములు, బి నరేష్, మచ్చ కృష్ణ, యాదగిరి, పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దారుగా అశ్విని

**అర్వపల్లి ఏప్రిల్ 6 మన సాక్షి**



అర్వపల్లి మండల తాసిల్దార్ కార్యాలయానికి నూతన డిప్యూటీ తాసిల్దార్ గా ఎస్ అశ్విని ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. సాదా బైనమా, భూభారతి, కార్యక్రమాలలో పని ఒత్తిడి ఉన్న, తాసిల్దార్ శ్రీకాంత్ ఒక్కడే ఇప్పటివరకు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాడు.

ఈరోజు నిజామాబాద్ జిల్లా నుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండలానికి డిప్యూటీ తాసిల్దారుగా ఎస్ అశ్విని పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తాసిల్దార్ తో పాటు పనిచేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, రెవిన్యూ అధికారులు రామరాజు జలంధర్ రావు, పార్టీ వెంకటరెడ్డి, ప్రసన్న, సందీప్, మల్లీశ్వరి ,సరిత, కడారి రాములమ్మ, ఆసియా, ఇబ్రహీం, సువర్ణ, రమేష్, సోమేశ్, ఆగేష్, జిపిఓలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్ ఆర్ ఎస్పీ నీళ్లు ఇవ్వాలి



**తుంగతుర్తి మన సాక్షి ఏప్రిల్ 6.**

తుంగతుర్తి రైతాంగం పంటలు కాపాడేవిధంగా ఏప్రిల్ నెలాఖరు వరకు నీళ్లు విడుదల చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శ్రేణులు నిరసన తెలియచేస్తూ రాస్తారోకో చేశారు. యాసంగి రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని. రైతుభిమా అమలు చేయాలని డిమాండ్ చేసారు. మండలంలోఎస్ ఆర్ ఎస్పీ కాలువ నీళ్ళను బందు చేయడం వలన దాదాపు ఇరవై శాతం పంటలు నిండు పొట్ట దశలో ఎండిపోయి ప్రమాదం ఉందని. రైతాంగం తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులకు తెలియ పరచినప్పటికీ కలెక్టర్ సైతం ఇప్పటివరకు స్పందించ లేదని అన్నారు... స్థానిక సామెల్ వెంటనే జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.. రైతాంగం సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల లో గడ్డు కాలమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు గుండగాని దుర్గయ్య గాజుల యాదగిరి సర్పంచ్ లు మనోజ్ ఎల్లయ్య. కర్ణాకర్. మాజీ ఎంపీటీసీ.నరేష్ నాయక్. మాజీ సర్పంచ్ విరోజీ నాయక్. తడకమళ్ళ రవి కుమార్.నాగమల్లు మహేందర్. భాస్కర్. సైదులు క్రాంతి. జాని.. ధర్మానాయక. తునికిలక్ష్మి. బిక్షం.. సూరయ్య. వీరన్న. సాయికిరణ్.. తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అలుపెరగని పోరాటం చేయాలి

**అర్వపల్లి ఏప్రిల్ 6 మన సాక్షి**



క్షయ వ్యాధిపై ప్రజలు స్వచ్ఛంద సేవ కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రజాప్రతినిధులు అందరు కూడా వాళ్ళు పెరగని పోరాటం చేసి ఈ వ్యాధులు దేశంలో లేకుండా పారదోలాలని మండల వైద్యశాఖ అధికారి భూక్య నగేష్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామన్నగూడెం లో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గత పది సంవత్సరాల నుండి షుగరు, బిపి, ల తో, బరువు తక్కువ ఉన్న 20 మంది గ్రామస్థులను పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు,అదేవిధంగా మద్యపానం దుమ్ముపాలెం అలవాటు ఉన్న వారికి కూడా పరీక్షలు నిర్వహించిన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ బి నోడల్ పర్సన్, కుంభం వీరయ్య గౌడ్, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, ఆశ కార్యకర్తలు శైలజ పాల్గొన్నారు.

# కేతేపల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**కేతేపల్లి ఏప్రిల్ 06 మనసాక్షి.**

కేతేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేతేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పిట్టల వెంకట్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఆధ్వర్యంలో భారతదేశపు అభివృద్ధి పథం వైపుకు దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయితగోని అనిత, చినేని జానీ, తాడోజు నరసింహ చారి, వీరబోయిన నాగయ్య, ఇరగదిండ్ల పద్మ, నూకల సంధ్య, తోవిటి అఖిల్, అయితగోని శేఖర్ లింగాల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# కవల ఆడపిల్లల హత్య కేసు చేదించిన పోలీసులు

**కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్**

**కరీంనగర్ ఏప్రిల్ 06, మనసాక్షి:**




సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్యకు సంబందించిన వివరాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వెల్లడించారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ కి చెందిన కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి, గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు. ?ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. ?అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడు. ?నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం (ఏప్రిల్ 5) మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. ?కచ్చు శ్రీశైలం (తండ్రి) ?కచ్చు అశోక్ (తాత) ?కచ్చు లావణ్య (నానమ్మ) ?కచ్చు రాకేష్ (బాబాయ్) లను పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సీఐ నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు



**వెల్దండ ఏప్రిల్ 6 మన సాక్షి:**

మండల పరిధిలోని తీమ్మినోని పల్లి గ్రామంలో సోమవారం వేసవి కాలంలో ప్రజలకు నీటి కొరత లేకుండా సర్పంచ్ శారద హరి కిషన్ నాయక్ చర్యలు చేపట్టారు.బోరు బావిలో నూతనంగా కొత్త మోటర్ ను దించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ఉప సర్పంచ్ శైలజ గ్రామ కార్యదర్శి అరుణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**గోదావరిఖని ఏప్రిల్ 6 మన సాక్షి**



రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నగర పాలక సంస్థ పాలకవర్గం చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాలని నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజు తో కలసి సోమవారం 52 వ డివిజన్ కాకతీయ నగర్ లో పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కొరకు తెప్పించిన కంకర , ఇసుక కుప్పలు రోజుల తరబడి రోడ్లపై చెల్లా చెదురుగా ఉండడంతో వాహనాలకు దారి లేకుండా ఇరుకుగా మారడంతో పాటు ప్రమాదాలకు గురువుతు న్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని అన్నారు. తన పర్యటనలో భాగంగా ఒకరి ఇంటి ముందు రోడ్డు మీద ఇసుక కుప్ప ఉండడం గమనించి వెంటనే తొలగించుకోవాల్సిందిగా సదరు ఇంటి యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. అలాగే దుకాణయజమానులు తమ సామాగ్రి రోడ్డుపై కాకుండా తమ ఆవరణ లోపల ఉంచుకోవాలని సూచించారు. కాకతీయ నగర్ లో ఉన్న పెద్ద మురుగు నీటి కాలువ లో సుమారు కిలో మీటర్ పూడిక తొలగించడంతో పాటు కాలువలో పూడిక చేరకుండా ఉండడానికి చెత్త వేయకుండా సహకరించాలని కాలనీ వాసులను మేయర్ స్వయంగా అభ్యర్థించారు. రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే ఎం ఎల్ ఎ , నగర పాలక సంస్థ పాలక వర్గం చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎ ఇ. జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , జవాన్ దయాకర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లోఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**వెల్దండ ఏప్రిల్ 06 మన సాక్షి :**

వెల్దండ మండల ఎంపీడీవో ఈసం కృష్ణయ్య సోమవారం లింగారెడ్డిపల్లి, పొతేపల్లి,ఎంజీ కాలనీ తాండా గ్రామాలను సందర్శించడం జరిగింది. లింగారెడ్డిపల్లి గ్రామంలో నర్సరీని సందర్శించి కూలీలతో మాట్లాడటం, పని ప్రదేశంలో త్రాగునీరు ఏర్పాటు చేశారా, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచారా, రోజువారీ కూలీ రూ. 307/- వస్తున్న వివరాలను ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చుటకు తగు చర్యలు తీసుకొనుటకు మేట్ కు సూచనలు చేయడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించడం, ఈనెల 20 వ తేదీ నాటికి గృహప్రవేశం చేసుకొనుటకు లబ్ధిదారులకు సూచనలు చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందుతున్నాయా అని ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకోవడం, హాజరు రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా సక్రమంగా జరుగగేటట్లు చూడాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింది. పొతేపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ తో కలిసి పారిశుధ్య పనుల నిర్వహణను, తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు చేయడం జరిగింది. మహాత్మా గాంధీ కాలనీ తాండాలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా గురించి ఆ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీఓ తో పాటు శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, సర్పంచులు మొహమ్మద్ పాషా, కొండల్ యాదవ్, ముడావత్ దస్లీ, పంచాయతీ కార్యదర్శులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ లు, వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# నేడు ఎస్ఎస్ సి స్పాట్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు

**జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షుడు ఏ. మాణయ్య**

**అందోలు, మార్చి 06, మన సాక్షి :**



ఎస్ ఎస్ సి మూల్యాంకన పారితోషికం, కులగణన పారితోషికం చెల్లించనందుకు నిరసనగా నేడు టిటిజేఏసీ , యూఎస్ పీసీ జాక్టో ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు స్పాట్ కేంద్రాలలో భోజన విరామ సమయంలో నిర్వహించబడతాయని జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షుడు ఏ. మాణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. యస్.యస్.సి. స్పాట్ మూల్యాంకన విధులు మార్చి 2025లో నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. కులగణన విధులు పూర్తయి 18 నెలలు అయినా పారితోషికం చెల్లింపులు జరపకపోవడం అన్యాయమన్నారు. 10వ తరగతి మూల్యాంకన విధులకు చెల్లించే పారితోషికం గత 7 సంవత్సరాలుగా పెంచలేదని . ఇంటర్ స్పాట్ రేట్లు రెండుసార్లు పెంచారని ఆయన గుర్తుచేశారు. పదవతరగతి స్పాట్ రేట్లు కనీసం 50 శాతం పెంచాలని, అలాగే ఈ సంవత్సరం స్పాట్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం పూర్తి కాగానే ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ ఆందోళనలు వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే చెల్లించగా మిగిలిన అన్ని జిల్లాల 2025 మార్చి ఎస్ఎస్ సి స్పాట్ మూల్యాంకనం పారితోషికం, కులగణన పారితోషికం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సీ ఎం ఆర్ ఎఫ్ నిరుపేదలకు వరం

**ఊర్కొండ, ఏప్రిల్ 06,మన సాక్షి**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి తోడుగా ఉంటుందన్ని మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అన్నారు.మండల పరిధి లోని జకినాలపల్లి గ్రామానికి చెందిన గుంగ్లపల్లి లక్ష్మమ్మ శ్రీను 20000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి చేతుల మీదుగా అందజేశారు, ఈ సహాయ సహకారానికి అండగా నిలిచిన జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అలాగే జడ్చర్ల శాసన సభ్యులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి చిన్న వెంకటయ్య నర్సింహరెడ్డి పోలే లింగమయ్య 2 వార్డు నెంబర్ నరేందర్ రెడ్డి,మహేష్ రాంగోపాల్ రెడ్డి కిషోర్ మహేష్ సందీప్ రెడ్డి మహేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 29 ఫిర్యాదులు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 06 మనసాక్షి :-**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

**కరీంనగర్, ఏప్రిల్ 06, మనసాక్షి :**



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో 20వ డివిజన్ రేకుర్తిలో పార్టీ శ్రేణులతో కలసి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాత్మ మానవవాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడి దేశ నిర్మాణం లో సమస్యల పరిష్కరనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు
.అలాగే కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు గోదారి నరేష్, గడ్డం రాజేష్, గుంటి వినీత్, జుట్టు మమత, మారుపాక సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## బాలిక హత్య కేసును చేదించిన పోలీసులు.

### గతంలో నిందితునిపై అత్యాచారయత్నం కేసు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 06 మనసాక్షి :-**




నారాయణపేట మండలం పరిధిలోని అమ్మిరెడ్డి పల్లి లో సంచలం సృష్టించిన ఐదు సంవత్సరాల బాలిక హత్య కేసును పోలీసులు చేదించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మీడియా సమావేశంలో హత్యకేసు వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత నెల మార్చి 31న అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి చెందింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. బాలిక మృత దేహ పోస్టుమార్టం నిర్వహించగా బాలికపై లైంగిక దాడి చేసి అనంతరం హత్య చేసినట్లు
వెల్లడైందన్నారు. ఎస్పీ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్క చిన్న నరసింహులు (42)అబ అదుపులోకి తీసుకొని విచారించగా అతను నేరాన్ని అంగీకరించాడని ఎస్పీ తెలిపారు. తీసుకు సంబంధించిన కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పై గతంలో అత్యాచారయత్నం కేసు నమోదు నమోదయిందని తెలిపారు. నిందితుని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్ డి ఓ లింగయ్య బీసీ ఆర్ బి డిఎస్పి మహేష్ ఆధ్వర్యంలో కేసు చేదించడం జరిగిందని తెలిపారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హక్, డిఎస్పి లింగయ్య, సిఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావం దినోత్సవం

**ధర్మారం, ఏప్రిల్,6: మన సాక్షి,**



ధర్మారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, ఆధ్వర్యంలో ధర్మారం మండల బిజెపి నాయకులతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీఆని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ, మళ్లీ దేశంలో మరియు తెలంగాణలో మోడీ ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన అన్నారు, మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో రాష్ట్రంలో కరీంనగర్ మేయర్ పీఠం కైవాసం చేసుకున్న విషయం తెలిసిందే, రాబోయే ప్రభుత్వం తెలంగాణలో బిజెపి అని వారు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో , మండల పార్టీ అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, మండల ఉపాధ్యక్షులు, కర్రే లక్ష్మణ్, దేవి కొమరేష్, సామంతల కిరణ్, బిజెపి యువ మోర్చాఅధ్యక్షులు మామిడి చెందు, బిజెపి సీనియర్ నాయకులు సురకంటి తిరుపతిరెడ్డి, (లడ్డు) గుండా సత్యనారాయణ రెడ్డి,సంద నేని లక్ష్మణ్ ,కొలిపాక మణికంఠ, దేవసాని రాజన్న, నాడే మల్లేశం, మల్యాల వెంకటేష్, బాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వేల్పుల తిరుపతి, చెనెల్లి సతీష్, నేరెళ్ల రమేష్, దూడరాజు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో సహపంక్తి భోజనం





ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 6, మన సాక్షి ;**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక క్యాంపు కార్యాలయంలో వినూత్నంగా ఈ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.సన్నబియ్యం పథకం ద్వారా పేద ప్రజలకు అందుతున్న మేలును చాటిచెప్పేలా, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. స్వయంగా వడ్డించారు.అనంతరం, తన కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య లబ్ధిదారుల సరసన కూర్చుని సహపంక్తి భోజనం చేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ హాజరయ్యారు.ఆయనతో పాటు అధికారులు,స్థానిక మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, పట్టణ నాయకులు, మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల కృషిని, ప్రజల సహకారాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.భోజన విందు అనంతరం సి ఎం ఆర్ ఎఫ్,కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 2 కోట్ల, 55 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ..

వ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.సన్నబియ్యం పథకం ద్వారా సామాన్యుడికి నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు.వ రాబోయే రోజుల్లో మిర్యాలగూడను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి కి ఎమ్మెల్యే సన్మానం

**కూకట్పల్లి మన సాక్షి.ఏప్రిల్ 5,**



హైదరాబాద్ దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం నేడు క్రీడాస్ఫూర్తితో కళకళలాడింది. మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన అథ్లెట్లకు నగదు బహుమతులు అందజేశారు.

ఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా నిలిచింది ప్రముఖ పారిశ్రామికవేత్త ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డిని సన్మానం. కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కెపి. వివేకానంద మరియు మర్రి లక్ష్మణ్ రెడ్డి చేతుల మీదుగా వెంకట రెడ్డిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ, “వెంకటరెడ్డి వంటి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి క్రీడాకారులను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం. ఇలాంటి సహకారం వల్ల మరెంతో మంది యువ అథ్లెట్లు దేశానికి కీర్తి తీసుకువస్తారు” అని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ప్రతినిధులు, ప్యాట్రన్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఈ కార్యక్రమం అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# అత్యంత వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 6 మనసాక్షి**



అల్వాల్ పట్టణ పరిధిలోని కనాజిగూడ మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం రెండవ రోజు శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకంలు భక్తులచే స్వయంగా హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవ హోమ కార్యక్రమంలో పాల్గొనే భక్తుల కు ఏలినాటి శని దోషాలతో బాధపడుతున్న వారందరికీ నవగ్రహ దోషాలు, అభీష్ట సిద్ధి ఆటంకాలు తొలగి సకల శ్రేయస్సును కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు

# పాఠశాలను సందర్శించిన జర్మనీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

**ధర్మారం, ఏప్రిల్ 6: మన సాక్షి,**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలను సోమవారం రోజున జర్మని దేశానికి చెందిన మై వాయిస్ ఫర్ పూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఓడేట్టే మేజమే కల్డవెల్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,బోధనా విధానాలు,పాఠశాల మౌళిక వసతులు,ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలు పరిశీలించారు. విద్యార్థులతో పాఠశాలలో బోధన విధానం, ఫలితాల సాధన, కావాల్సిన వసతుల వంటి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న పాఠశాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ గత డెబ్భై ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ పాఠశాలకు పత్తిపాక గ్రామంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాలనుండి విద్యార్థులు కాలినడకన వచ్చి ఈ పాఠశాలలో విద్యనభ్యసించేవారని వేలాదిమంది విద్యార్థులకు అక్షర జ్ఞానం అందించిన గొప్ప వారసత్వ సంపద ఈ పాఠశాల స్వంతం అనీ, ఇది ఒక పాఠశాలనే కాకుండా పేద విద్యార్థులకు ఒక అక్షర దేవాలయం అనీ అన్నారు.ఈ



పాఠశాల 1989 లో బైఫర్ కేట్ అయ్యి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గత విద్యాసంవత్సరం వరకు నలభై రెండుగా ఉండగా ఉపాధ్యాయ బృందం, యువత, గ్రామ ప్రముఖుల సహకారంతో గత సంవత్సరం బడిబాటలో తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ఒక ఆటో ఏర్పాటు చేసుకొని యాభై నాలుగు మంది వివిధ ప్రవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను చేర్చుకొని ప్రస్తుతం తొంబై ఆరుకు చేరుకున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలకు వాటర్ ప్లాంట్, ప్లే జోన్, టీచింగ్ ఆర్థికల్స్ తో పెయింటింగ్, విద్యార్థుల రవాణా సౌకర్యానికి చేయూత కావాల్సిందిగా ఓడేట్టే మేజమే కల్డవల్ ను కోరగా వారు తప్పకుండా తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వసతుల కల్పనకు సహకారం అందిస్తామని తెలిపారు.రీడింగ్ ఛాంపియన్ గా జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన ఆధ్యంత్ ను, స్పోర్ట్స్ పోటీలో రాష్ట్ర స్థాయికి వెళ్లిన ప్రజ్వల్ ను, గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన హనీస్ సుల్తానా, అక్షద లను అభినందించారు.అలాగే ఓడేట్టే ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా, మెమోంటోలతో సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉమెన్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి జమున రాణి,ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్,ఉపాధ్యాయులు గంట్రాతి శ్రీలత,అనుమల్ల శారద,సిరిపురం సునిల్, ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ ద్విటి హైమావతి, అరుణశ్రీ,చొప్పదండి బాయ్స్ హైస్కూల్ పిజికల్ డైరెక్టర్ కృష్ణ,నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,అంగన్వాడీ టీచర్ వినోద, విద్యార్థుల తల్లిదండ్రులు,అనిల్, లచ్చిరెడ్డి, కవిత, చంద్రకళ, అంజలి, నర్సవ్వ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ లో ఇళ్ల నిర్మాణాల పరిశీలన

**కంగ్టి, ఏప్రిల్ 06, మన సాక్షి :-**



కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి జ్ఞాన్ దేవ్ తో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ లబ్ధిదారులు 400 స్కేర్ఫీట్ నుంచి 600 స్కేర్ఫీట్ లోపు నిర్మాణం చేయాలన్నారు. లబ్ధిదారులకు నాలుగు విడతల్లో బిల్లులు జమ అవుతాయని తెలిపారు. లక్ష బేస్మెంట్ లెవల్ ,లక్ష లెంటల్ లెవల్, రూ.2 లక్షలు స్లాబ్ లెవల్, రూ.లక్ష ప్లాస్టరింగ్ వరకు విడతల వారీగా జమ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి,, ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**కొల్చారం, ఏప్రిల్ 06,మన సాక్షి**



కుల మత వర్గ రాజకీయాలకతీతంగా కోనాపూర్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కోనాపూర్ సర్పంచ్ మోత్కు మల్లేశం, కొల్చారం మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ఆరు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సోమవారం గ్రామ పెద్దలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ ద్వారంలో ఉన్న అంబేద్కర్, శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పెడస్ట్రాల్ నిర్మాణం చేపట్టారు. అలాగే గ్రామ యువత సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మురళి, మాజీ సర్పంచులు రమేష్, వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, విజయ నర్సింలు,యువత నాయకులు శంకర్, ఆంజనేయులు, భాగయ్య, కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాములు, మాణిక్య రెడ్డి, సిద్ధ రాంరెడ్డి, బండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మా పోస్ట్ ఆఫీస్ మాకే కావాలని ఎంపీకి వినతిపత్రం

**వెల్దండ ఏప్రిల్ 06 మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ ను చారకొండ మండలంలోని కమలాపూర్ తండాకు తరలించడం జరిగింది. దీంతో సోమవారం ఆ గ్రామ సర్పంచ్ వడ్త్యావత్ ధన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని కలసి మా గ్రామ పోస్ట్ ఆఫీస్ ను తిరిగి ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చెదురుపల్లి లోని పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ మహిపాల్ నాయక్, యువ నాయకులు పోలే అశోక్, బచ్చయ్య గౌడ్, కమ్మ గోని తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరుతల రామాయణం సాంస్కృతిక ప్రదర్శన..

**కరీంనగర్, ఏప్రిల్ 06, మనసాక్షి :**



అపర భద్రాద్రి ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చిరుతల రామాయణం సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రంగస్థలం కళాకారుల అసోసియేషన్ జిల్లా శాఖ , ఇల్లంతకుంట, జమ్మికుంట మండల శాఖ , గురువు కోడూరు తిరుపతి ,తెలంగాణ రంగస్థలం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన చిరుతల రామాయణ కార్యక్రమం మల్యాల గ్రామ కళాకారులచే గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. చివరి రోజు ఆహ్లాదకరంగా ఆంజనేయుడు లంకకు బయలుదేరూ సన్నివేశాలతో రావణువధ జరిగే సన్నివేశం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం కళాకారుల అసోసియేషన్ జిల్లా కోశాధికారి నలగోని రమేష్, శంకరపట్నం మండల అధ్యక్షుడు దొంగల రాజయ్య, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కోడూరు రవీందర్, వివిధ గ్రామాల కళాకారులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు టీకాలు




**వెల్దండ ఏప్రిల్ 06 మన సాక్షి:**

పశువులకు ఇస్తున్న ఉచిత గాలికుంటు టీకాలను పాడి రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బండోనిపల్లి గ్రామం లో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్య అధికారి తనిఖీ చేసి రైతులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాడి రైతులు పశువైద్యాధికారి రాజేష్ కుమార్, మరియు పాసింగ్ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విరాళాలకు భారీ స్పందన

**వెల్దండ ఏప్రిల్ 06 మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్న విరాళాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. గ్రామానికి చెందిన పకాడి గోవర్ధన్ తండ్రి రామలింగం రూ. 5016 రూపాయలు, కొమ్ము ఈశ్వర్ 5016 రూపాయలు, ఎర్ర జంగయ్య రూ. 3 వేలు, పకాడి మహేష్ రూ. 2516, పకాడి రామాంజనేయులు రెండు విడుతలుగా రూ. 6516 రూపాయలు, శారద రూ.3000 రూపాయలు,పోలే సునీత రూ.500,పకాడి బస్వరాజ్ రూ. 2016, పోలే కుమార్ రూ. 2016 రూపాయలు, కాపాడి సుగ్యానమ్మ రూ. 2 వేల రూపాయలు, పకాడి. అంజయ్య రూ. 2 వేలు, పకాడీ జగన్ రూ. 2016 రూపాయలు సోమవారం కమిటీ సభ్యులు పడాల వెంకటేష్ కు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్ము రామస్వామి, వార్డు సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ప్రధాన కార్యదర్శి పోలే అంజయ్య,కొమ్ము రవి, పకాడి పరమేష్, పోలే వెంకటయ్య, పకాడి అంజయ్య, కొమ్ము మల్లేష్, పకాడి అల్లాజి , పోలే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.

**మిర్యాలగూడ, ఏప్రిల్ 06, మన సాక్షి**





సోమవారంమిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల పనుల పురోగతిని సమీక్షించారు.పరిశీలన సందర్భంగా మిగిలి ఉన్న అన్ని పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, ప్లంబింగ్ పనులు, టాయిలెట్లు, కిచెన్ ఏర్పాట్లు, రోడ్లు మరియు డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

ఇళ్లన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా గృహ నిర్మాణం పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,కలెక్టర్ వెంట ఉన్నారు .

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేములపల్లి, ఏప్రిల్ 06, మన సాక్షి:**



మండలంలోని సల్కునూరు గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సహకార పర్యవేక్షణ అధికారి రజిత, గ్రామ సర్పంచ్ నారబోయిన సతీష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి.. మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వాకిటి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు హమాలీ సంఘం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం గా పూర్తి

**రామసముద్రం ఏప్రిల్ 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో శ్రీరామ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,అందరి సమన్వయం తో జిల్లా అధికార యంత్రాంగం టీటీడీ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయడం సాధ్యమైందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.సోమవారం ఒంటిమిట్ట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారని చమర్తి పేర్కొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా ఒంటిమిట్ట ను అభివృద్ధి చేస్తామని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు.

మూడు నెలల్లో ఒంటిమిట్ట మండలంలో వ్యవసాయ రంగానికి ప్రాణప్రదమైన శ్రీరామ ఎత్తి పోతల పథకాన్ని 12 కోట్ల రూపాయలతో పూర్తి చేసేందుకు సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. అదేవిధంగా ఒంటిమిట్టలో భక్తులకు కనీస సౌకర్యాలు కోసం కాటేజీ నిర్మించేందుకు 17 కోట్లతో వంద గదుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.అంతేకాకుండా 20 కోట్లతో ఒంటిమిట్ట చెరువులో ఐలాండ్ తరహాలో జాంబవంతుని విగ్రహంతో పాటు శ్రీరాముని విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నుంచి ఒంటిమిట్టకు అనుసంధించేలా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని కనెక్టివిటిని చేయాలని సీఎం ఆదేశించారన్నారు.రానున్న రోజుల్లో ఒంటిమిట్టను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రధానంగా ఆధ్యాత్మిక నగరంగా ఎకనమిక్ జోన్ గా ఒంటిమిట్టను అభివృద్ధి చేసి ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు.ఒంటిమిట్ట చేనేత క్లస్టర్ అభివృద్ధితోపాటు, ఇక్కడ ప్రజలు గల్ఫ్ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి చూసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు.రాష్ట్ర ప్రజల కు శ్రీరాముని దీవెనలు అన్ని విధాల ఉండడం వల్లే శ్రీరాముని బ్రహ్మోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం నవ్వతో న భవిష్యత్ నిర్వహించడం సాధ్యపడిందనీ ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ఏప్రిల్ 6 మనసాక్షి**



తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నెల 11న నల్గొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్ లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం అవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు.పరిశ్రమల ఏర్పాటు పై సందేహాలు ఉన్న రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణులతో సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న అవిష్కర్తలకు వనరులు ఉండేలా స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో చర్చించవచ్చని, వ్యాపారం సవాళ్ళను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని కావున జిల్లాల నుండి ఔత్సాహిక వ్యవస్థాపకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ సతీష్, ఈడియం అమిద్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దండ ఏప్రిల్ 06 మన సాక్షి:**



వెల్దండ మండలంలోని వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. కల్వకుర్తి బాజాపా ఇంచార్జ్ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బొల్లంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఇద్దరు ఎంపీలతో మొదలైన భాజాపా ప్రస్థానం నేడు దేశంలో వరుసగా మూడు పర్యాయాలు గెలిచి ప్రజల మన్ననలు పొందిందన్నారు. బిజెపి పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు బుడం వెంకటయ్య, నాగేష్, జగన్ చారి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీ ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

**శంకర్‌పల్లి: ఏప్రిల్ 06: (మన సాక్షి):**



ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ మీర్ ముదసర్ అలీ తెలిపిన వివరాల ప్రకారం సింగాపురం వార్డుకు చెందిన వడ్డే మల్లేష్ (50) మున్సిపల్ లో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపాల్టీకి చెందిన ట్రాక్టర్ అదుపుతప్పి గుంతలో పడగా, ట్రాక్టర్ కింద డ్రైవర్ పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**రామసముద్రం ఏప్రిల్ 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా భారతీయ జనతాపార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రం లో అంబేద్కర్ సర్కిల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు బిజెపి జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో నే బిజెపి పార్టీ పరిపాలన విధానాన్ని మార్పులు చేస్తూ దేశాభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందని. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో అభివృద్ధిపథకాలు అందిస్తున్నారని, దేశ రక్షణకోసం నిరంతరం కష్టపడుతున్నారన్నారు. ఈ వేడుకలో పాల్గొన్నా.ఇంజం ఆనంద్ కుమార్, బిజెపి కృష్ణమూర్తి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చంద్రారెడ్డి, వెంకటేష్ బాబు,బిజెపి శ్రీనివాసులు, రాజేంద్ర వెంకటేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసమే బీజేపీ బలం

**నర్సింహులపేట,ఏప్రిల్06,మన సాక్షి:**



సిద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీల రాజకీయాలు నెరపుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కుంభం అశోక్ రెడ్డి పేర్కొన్నారు.నర్సింహులపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అశోక్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు అంత్యోదయ సిద్ధాంతాలను పునాదిగా చేసుకుని బీజేపీ ఆవిర్భవించిందన్నారు.అవినీతి రహిత, పారదర్శక పాలనతో దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్న పార్టీగా ఎదిగిందని చెప్పారు.ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోందని, యువత,మహిళలు,రైతులు సహా అన్ని వర్గాల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పార్టీ అధికారం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

డోర్నకల్ నియోజకవర్గంలో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏరనాగి కుమారస్వామి,మండల ఉపాధ్యక్షులు నేలకుర్తి సత్యనారాయణరెడ్డి,మెరుగు యాకయ్య, జిల్లానాయకుడు ఎర్ర వెంకట్రాంనరసయ్య ,బీజేవైఎం మండల ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్ర నితీష్ కుమార్, బూత్ అధ్యక్షులు దాసరోజు హరీష్ కుమార్,భోగి అనిల్,బోళ్ల సోమిరెడ్డి,గండిదామోదర్, పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ లో రోడ్ల నిధులపై
# రాజకీయ వివాదం

**నాచారం,ఏప్రిల్06,మన సాక్షి:**



నాచారం డివిజన్ భవాని నగర్‌లో సిమెంట్ రోడ్ల నిర్మాణంపై రాజకీయ వాదోపవాదాలు చెలరేగాయి. కార్పొరేటర్ ప్రత్యేక బడ్జెట్‌లో మంజూరైన రూ.40 లక్షలతో భవాని నగర్ మెయిన్ రోడ్డు, హెచ్ఎంటి నగర్ రోడ్ నం. 6, 7ల్లో చేపట్టిన సిమెంట్ రోడ్ల పనులకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు నిర్వహించడం శోచనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ విమర్శించారు. ఈ సందర్భంగా భవాని నగర్ మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ.80 లక్షల నిధులు ఏ బడ్జెట్ ద్వారా మంజూరయ్యాయో ఆధారాలతో ప్రజలకు వివరించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరైంది కాదని హితవు పలికారు. డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు చేపట్టిన మూడు రోడ్ల పనులకు తాను ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని, అలాంటప్పుడు తమ ద్వారా మంజూరైన పనుల వద్ద పాలాభిషేకాలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, రామకృష్ణ, భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రాంచందర్, మక్తాల శేఖర్ గౌడ్, రాజబాబు, జయరాజ్, మంగోల్ శివ, హరిప్రసాద్, వాసు, రోహిత్, శ్రీనివాస్, నరసింహ, శేఖర్ రెడ్డి, మల్లేష్ ఈశ్వర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్, ఏప్రిల్ 06 మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి లక్ష్మాపూర్‌లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 3వ వార్డు బూత్ అధ్యక్షుడు కిరణ్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జనసంఘ్ కాలం నుండి నేటి వరకు పార్టీ కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సేవకే అంకితమై నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది బీజేపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు బూత్ అధ్యక్షుడు సాయినాథ్ చారి, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పరమేష్, మహేష్, విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, 3వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థి లగిశెట్టి రమ్య,బీజేవైఎం నాయకులు రాకేష్ పటేల్, క్యాతం మురళి, వెంకటేష్ నాయక్, సూజిత్ పాల్, శ్రవణ్, భూపాల్, అరుణ్, మల్లిఖార్జున్, చరణ్ తదితర కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

## - ఎమ్మెల్యే బిఎల్ఆర్ లక్ష్మారెడ్డి



**వేములపల్లి, ఏప్రిల్ 06,మన సాక్షి:**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన తుపాకుల సరితకు మంజూరైన 35,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నారబోయిన సతీష్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.అత్యవసర సమయంలో వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సర్పంచ్ పిల్లల సందీప్,ఉప సర్పంచ్ రాచమల్ల చిన్న సైదులు,సందీప్, నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం



**కంగ్టి, ఏప్రిల్ 06, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల దమరగిద్ద (పీఎం) గ్రామంలో సోమవారం బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు నాందేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అనిల్, సీనియర్ నాయకులు రామచంద్రరావు, నీలకంఠం, యువకులు జ్ఞానేశ్వర్, కృష్ణ, ప్రశాంత్, పండరి, అంబదాస్, బస్వంత్, జ్ఞానేశ్వర్, మల్లేష్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పుష్ప పల్లకి పై పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు

**రామసముద్రం,ఏప్రిల్ 6 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని మాలేనత్తం గ్రామంలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. మాలేనత్తం గ్రామంలో కొలువైన శ్రీ కోదండరామ స్వాములవారి ఆలయంలో 11రోజులు పాటు ఉత్సవాలు గ్రామపెద్దలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని గ్రామస్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా శ్రీ కోదండ రామ స్వామివారికి అర్చకులు బాబూస్వామి ఆధ్వర్యంలో అర్చకుల బృందంచే వేద మంత్రాలతో,అశేష జనసమూహం మధ్య స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు .రాత్రి పలు రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్ప పల్లకి పై ఆశీనులు చేసి బానాసంచాలు, మేళతాళాలు, పిల్లనగ్రోవి, చెక్కభజనలు, మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవాన్ని కనువిందుగా నిర్వహించారు. స్వామివారికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు.బంధువులు, స్నేహితులు రాకతో మాలేనత్తం గ్రామం కళకలలాడింది . ఈ శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా ఆ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈశ్రీరాములవారి ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందో బస్త్ నిర్వహించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.